# దుర్గములను పడద్రోయజాలినంత దైవిక బలము

## (Divine Power to Demolish Strongholds)

**లేఖన భాగం :** 2 కొరింథీ. 10:1-13:14.

### ఉపోద్ఘాతం

ఈ వాక్య భాగం 2వ కొరింథీ పత్రికలో మూడవ మరియు చివరి ఆలోచనల సమాహారం. ఈ పత్రికలోని, ఆలోచనలు మూడు పెద్ద విభాగాలలో చదవబడాలి; అవి: 1-7 అధ్యాయాలు; 8 మరియు 9 అధ్యాయాలు చివరగా ఈ వాక్య భాగం. వాస్తవానికి, కొరింథీ పత్రికలను చదవడానికి చేసే వివరణాత్మక సామీప్యం అనేది 2వ కొరింథీ పత్రికలోని ఈ చివరి నాలుగు అధ్యాయాల్లో బయలుపరచబడిన చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన సమాచారాన్ని గూర్చిన అవగాహనను కోరుతుంది. అపొస్తలుల కార్యముల గ్రంథం 18 అధ్యాయం నుండి 20 అధ్యాయం వరకు లూకా నమోదు చేసిన వృత్తాంతం సందర్భంలో రెండు పత్రికలు తప్పక చదవ బడాలి. అపొస్తలుల కార్యములలోని లూకా రచనతో కొరింథీ పత్రికలకు వున్న సన్నిహిత సంబంధాన్ని బట్టి ఒక పత్రికను కథవలె, మరియు పత్రికవలె చదవడానికి మనం సూత్రాలను అన్వయించాల్సిన అవసరం ఉంది. 1వ భాగం మరియు 2వ భాగంలోని వివరణాత్మక పనిని పరిశీలించి 1వ భాగంలోని మూడు మరియు నాలుగు పాఠాలను ప్రత్యేకంగా గమనించండి. మూడవ పాఠంలో వున్న "మీరు, మేము, వారు" అనే చార్టును గమనించండి.

చెప్పాలంటే, ఈ చివరి నాలుగు అధ్యాయాల్లో సమస్య వెనుక వున్న సమస్యను కనుపరచబడానికి పౌలు సిద్ధమయ్యాడు. "అతిశయ కారణము వెదకువారు ఏ విషయములో అతిశయించుచున్నారో, ఆ విషయములో వారును మా వలెనేయున్నారని కనబడు నిమిత్తము వారికి కారణము దొరకకుండ కొట్టి వేయుట"యే అతని ఉద్దేశం (2 కొరింథీ. 11:12). పౌలును కలుపుకున్న "మేము" అనే వర్గానికి అపఖ్యాతి కలిగేలా "మీరు" అనే వర్గంలోని బలహీనతలను ఎరగా "వారు" అనే వర్గంవారు ఉపయో గిస్తూ ఉండియుండవచ్చు.

ఈ పాఠాల వరుసలో ఇదే చివరి పాఠం. ఈ పాఠ్యభాగ పుస్తకం యొక్క ఉద్దేశం ఏమిటంటే కొరింథీ పత్రికలను అధ్యయనం చేయడమే. ఒక వ్యాఖ్యానాన్ని వ్రాయడం దీనిలోని ఉద్దేశం కాదు; అయినా సరే, వ్యాఖ్యానాలు కలుపబడ్డాయి మరియు అవి కేవలం రచయిత యొక్క ఊహలుగా మాత్రమే స్వీకరించబడాలి. వాస్తవానికి, క్రైస్తవుల చేత బోధించబడే పాఠాలన్నీ మన ఊహలే. కేవలం దేవుని వాక్యమే సత్యం. కాబట్టి, ఇక్కడ ఉద్దేశం ఏమిటంటే, ఈ పత్రికలను సొంతంగా చదివే బైబిలు విద్యార్థులకు సహాయం చేయడమే. "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరి చూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" అని చెప్పిన అపొస్తలుని చేత ఈ పత్రికలు వ్రాయబడ్డాయి (1 కొరింథీ. 2:13). "మన మహిమ నిమిత్తము నియమించిన దేవుని" మనస్సు నుండి మన చేతుల్లో ఆత్మీయ సత్యాలను కలిగియున్నాం (1 కొరింథీ. 2:7). మహిమ కొరకైన అవసరతను ప్రతి మానవునిలోను దేవుడు వుంచాడు. దేవుని కుమారులు మరియు కుమార్తెలు అనే స్థితే పౌలు క్రైస్తవుల కోసం పొందిన వర్తమానం (2 కొరింథీ. 6:17, 18). మనం దేవుని మహిమ నిమిత్తం నిరీక్షణలో జీవిస్తాం; అయినప్పటికి, ఆయన మహిమే మనమాయన పిల్లలముగా ఉన్నప్పుడు మన మహిమ అవుతుంది (2 కొరింథీ. 3:18, రోమా 5:2).

దేవుని కుమారునిగా మన గుర్తింపు నా వ్యక్తిగత విశ్వాసమా కాదా అని తరచుగా ప్రతి క్రైస్తవుడు తనను తాను ప్రశ్నించుకోవాలి (రోమా 8:16). ఈ పత్రికలు అపొస్తలుడైన పౌలు యొక్క జ్ఞానమా, లేదా అతడు పరిశుద్ధాత్మ ద్వారా యేసుక్రీస్తు నుండి పొందాడా? మన ఆత్మలు వచ్చిన అదే దేవుని యొద్ద నుండే ఆ పత్రికలు వచ్చాయా? మనం తెలుసుకోగలం.

> *మీరు విశ్వాసముగలవారైయున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు కాని యెడల యేసు క్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా?* 2 కొరింథీ. 13:5.

మానవులు తమ్మును తాము పరీక్షించుకొనే సామర్థ్యం కలిగియున్నారు. ఈ సామర్థ్యంతో పాటుగా, ఏది మంచి ఏది చెడో తెలుసుకోగలిగే సామర్థ్యమును కలిగియున్నాం. ఆదాము హవ్వలు దేవునితో గల నిబంధనను అతిక్రమించారు గనుక ఇప్పుడు ప్రజలందరూ ఈ తెలివిని కలిగియున్నారు (ఆది. 3:22). పరిపక్వత చెందిన వ్యక్తులు తమ "స్వభావ" పరిస్థితికి బాధ్యులు. మన గత పాఠం నుండి మనం అర్థం చేసుకున్నట్లుగా, ఇతర వ్యక్తుల ప్రవర్తనకు బాధ్యులయ్యే పరిశుద్ధులు, రెవరెండ్స్, గురువులు, యాజకులు లేదా ఉపదేశకులు ఎవరూ లేరు. దేవుని వ్యాక్యాన్ని మనం సొంతగా చదువుట వలన మరియు మనం నేర్చుకుని నమ్మే దానిలో మన విశ్వాసాన్ని బట్టి, క్రైస్తవులు సాతాను దుర్గములను పడద్రోయజాలినంత బలాన్ని కలిగి యున్నారు. మనమెప్పుడైతే మన తల్లి గర్భం నుండి బయటికొచ్చామో అప్పుడే ఇక్కడ ఈ దుర్గములు వున్నాయి (1 కొరింథీ. 5:5; 1 కొరింథీ 2:11; 6:14-16; 11:3; ఎఫెసీ. 6:10, 11; 1 పేతురు 5:8). సాతాను లోకాన్ని నియంత్రించేవాడై యున్నాడు, కాని వాడి ముఖ్య ఉద్దేశం దేవుని సంఘాన్ని నాశనం చేయడము. వాడు తన గురిని చేరడానికి వెలుగు దూత వేషం వేస్తాడు (2 కొరింథీ. 11:14).

నేడు బహిరంగ ప్రసంగంలోను మరియు సంఘ బోధలోను సువార్తీకరణ పిలుపులో "పనిచేయడం" మరియు "శ్రమపడడం" అనే మాటలు వడపోయ బడుతున్నాయి (1 కొరింథీ.

15:58; 2 కొరింథీ. 1:7). మత సంబంధ ప్రజల యొక్క పెద్ద పెద్ద సమాజాలలో పేరు గాంచిన సమాజాలలో ఆదివారం ఆరాధన మరియు సహవాస భోజనాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. "మేము సువార్తికునికి మరియు అతని జతవారికి చెల్లిస్తున్నాం మరియు వారు సువార్త పనిని చూస్తారు" దాదాపుగా ఇలాంటి ఆలోచనే ఎక్కువగానే ఉంటుంది.

ఈ పత్రికలు చదివిన తర్వాత "విశ్వాసాన్ని కాపాడుకోవటం" అనేది మనలో కొంత మందికి ఒక విభిన్నమైన అర్థాన్ని ఇచ్చియుండవచ్చు. ఈ పాఠం యొక్క ఉద్దేశం ఏమిటంటే అకయలోని సంఘాలలో విభజన సమస్యకు ఆజ్యం పోసిన బలహీనతలను గూర్చి మరియు పాపాలను గూర్చి తెలుసుకోవడానికి 2వ కొరింథీ పత్రికలోని చివరి నాలుగు అధ్యాయాల గుండా వెళ్లడమే. కొంత మంది సభ్యులు "మనుష్యరీతిగా" నడుచుకునే స్థితికి ఎలా చేరారు? (1 కొరింథీ. 3:3). గత పాఠాలలో మనం అర్థం చేసుకున్నది, వారి విభజనకు ప్రారంభ సంగతి-మనుష్యులను గూర్చి అతిశయించటమే. ఇది సాతాను పని కోసం ద్వారాన్ని తెరిచింది.

## పాఠం

మనం ఎదురుచూస్తున్నట్లుగా సాతాను లోకంలో దుర్గములను కలిగియున్నాడు; అయినప్పటికి, "దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు" వాదనలను కలుగజేసి వితర్కాలను స్థాపించడమే వాడి గొప్ప ఆశ (2 కొరింథీ. 10:5). ఇంగ్లీష్ KJV లో కొంచెం విభిన్నంగా వుంది. వితర్కములు (NIV) మరియు ఊహలు (KJV) అనే ఈ మాటలు *లొగిస్‌మోస్* అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడ్డాయి. దాని అర్థం "కారణం వెదకటం." కారణం వెదకటం అనేది మనుష్య జ్ఞానంలో వున్న తత్వశాస్త్రంలో ఒక గుణలక్షణం. ఆటంకము అనే మాట *హుప్‌సొమె* అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది; దాని అర్థం "దానికదే ఘనపర్చుకోవడం."

"హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడువారిని" (2 కొరింథీ. 5:12) బట్టి సాతాను దుర్గములలో ఒకటి అభివృద్ధి చెందింది. "పై రూపము నందు అతిశయపడే వారి" ఊహలు **లేఖనాల ఆధారం**లేని "హెచ్చు సంగతులను" కొన్నింటిని అభివృద్ధి పర్చాయి. రోమన్ కథోలిక్ లేదా ఈస్టర్న్ ఆర్థొడాక్స్ సంఘాలకు ప్రాథమిక లేఖనాల ఆధారం ఏదీ లేదు. ప్రతి ఒక్కరూ ఈ మాట అర్థం చేసుకుంటారు: మత బృందాలలో లోకం తన ఉనికి కోసం మనుష్యజ్ఞానాన్ని స్వీకరిస్తుంది. సిద్ధాంతభేదమున్న సంఘాలు, బాగా పేరుగాంచిన సంఘాలు మరియు అభివృద్ధి చెందుతున్న ఉద్యమాలు ఇవన్నీ దేవుని వాక్యమే తమ పునాది అని చెప్పుకుంటారు; అయినప్పటికి, వారు తమ బోధకు గాని నిర్వాహణకు గాని దేవుని జ్ఞానాన్ని ఉపయోగించరు. ఇవన్ని మత కౌన్సిల్స్ మరియు బోర్డుల ద్వారా పుట్టిన ఊహలు మరియు వితర్కాలు; కాబట్టి, వారు మనుష్యజ్ఞానాన్ని బట్టి సంఘాలను రూపొందిస్తారు. అది మొదటి శతాబ్దమందు కొరింథు మరియు ఎఫెసీ వంటి స్థలాల్లో ప్రారంభమయ్యింది (ప్రకటన 2:4). అది మొదటి శతాబ్దమందు అంతమవ్వదని యేసుకు తెలుసు. క్రొత్త నిబంధనలో ఈ పత్రికలను ప్రభువు చేర్చడానికి అదే ఒక కారణం అని మనం గట్టిగా నమ్మగలం.

దేవుని జ్ఞానం మీద కాకుండా "ఊహలు" మీద తమ పునాదిగల ఈ మత పరమైన ప్రజల బృందాలు, "ప్రపంచంలో క్రైస్తవ సమాజం" అనే మాటను పరిపాలిస్తున్నాయి. అయినా సరే, క్రీస్తు శరీరంవలె పని చేస్తున్న దేవుని ఆలయమైన "క్రీస్తునందు"న్న దేవుని సంఘాన్ని వారు పరిపాలించరు (1 కొరింథీ. 1:2; 3:16; 12:12-14). క్రీస్తు కోసం వధువుగా పౌలు సిద్ధపరచిన సంఘం ఇదే. అది ఇప్పటికీ ఇంకా పవిత్రమైన కన్యగానే ఉంది; అయినప్పటికినీ, గుర్తించడం కష్టం (2 కొరింథీ. 11:2). ఆమె ఎవరో దేవునికి తెలుసు మరియు ఒక రోజు ఆయన ఆమెను క్రీస్తు యెదుట నిలబెడతాడు (ప్రకటన 19:6-8). వధువు యొక్క పవిత్రతను దోచుకునేలా ప్రయత్నించడానికి కొరింథీ సంఘంలోని కొంత మంది బలహీన సభ్యులను ఉపయోగించుకునే కొంత మంది దొంగ అపొస్తలులను సాతాను వాడుకుంటున్నాడు. ఇందుకోసమే పౌలు ఈ పత్రికలను వ్రాసాడు. మనలో దేవుని రాజ్యాన్ని కలిగి యుండాలని కోరుకునే క్రైస్తవులైనవారు యేసు ఆ రాజ్యాన్ని సమస్తమైయున్న తండ్రియైన దేవుని యొద్దకు తిరిగి తీసుకెళ్లినప్పుడు వారు ఆయన రాజ్యంలో వుండాలని కోరుకుంటే ఈ పత్రికల్లో వున్న జీవ సూత్రాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది (1 కొరింథీ. 4:20; 15:24). ప్రజలు ఒకవేళ దేవుని సంఘాన్ని విడిచి పెట్టవచ్చు, కాని వారు దానిని విభజించరు.

కొరింథీ పత్రికల్లో పౌలు తెలియజేసిన విభజన సమస్య అనేది విశ్వమంతా వున్న క్రైస్తవ సంఘాల్లో ప్రాథమిక సంఘ ప్రభుత్వమని పిలువబడే దానిని నాశనం చేసింది. Webster's Seventh New Collegiate Dictionary (వెబ్‌స్టర్స్ సెవెన్త్‌న్యూ కాలేజియేట్ డిక్షనరీ) ప్రకారం **ప్రాథమిక** (fundemental) అంటే : ఎ. అసలైనదిగా పని చేయడం లేదా ఉత్పత్తి చేసే మూలకం: **ప్రాథమికం.** బి. ప్రాథమిక సహాయ ఉనికిగా పని చేయడం లేదా ముఖ్యమై నిర్మాణాన్ని దృఢపర్చటం లేదా ముఖ్యమైన పనిని దృఢపర్చటం : **మూలధారం** ఈ పత్రికల్లో పౌలు మాట్లాడుతున్న దేవుని సంఘానికి దేవుని వాక్యమే ప్రాథమికమైన పునాది. "వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథీ. 3:11). యేసు దేవుని వాక్యాన్ని బోధించి అలా జీవించాడు. ఆయనే "జీవవాక్యము" (1 యోహాను 1:1). "నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని..." (మత్తయి 16:18) యేసు చెప్పాడు. పౌలు దేవుని వాక్యాన్ని "అవును" మరియు "కాదు" అని బోధించేవాడు మరియు ఉపదేశించేవాడు కాదు (2 కొరింథీ. 1:18-22). "పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని" చెప్పబడిన యేసు మాటకు అతడు ఆమెన్ అని క్రింద లేఖనంలో చెప్పున్నట్లు వుంది.

*మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయుము, మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావు గాని,* ***దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి.*** *మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయ సిద్ధపడియున్నాము. 2 కొరింథీ. 10:3-6.*

మతపర విభజన స్వీకరించబడే లోకంలో మనం జన్మించాం. అది మంచి దేనని బోధించ బడింది కాని అది సాతాను చేసే ఒక చెడ్డ కార్యం అని పౌలు మనకు బోధించాడు (2 కొరింథీ. 11:14, 15). ఒక వ్యక్తి సాహిత్యాన్ని చదవగలిగే పరిపక్వత పొందేవరకు మనం కుటుంబ మతాన్ని మరియు ఇతరుల ప్రాముఖ్యతను తప్పక అంగీకరించాలి. మనకు మనంగా చదివి ఆలోచించ డానికి నేర్చుకునేవరకు ఇతరుల ప్రవర్తనను బట్టి విధేయతతో నేర్చుకునే విషయానికి ప్రజలందరూ లోనయ్యేవారై యున్నారు. చాలా మంది ప్రజలు దేవుని వాక్యాన్ని సొంతగా చదవటం ద్వారా క్రీస్తుకు శిష్యులుగా (నేర్చుకునేవారు) మారలేదు. రుచి, అందం, విలువలు మరియు మతం అనే విషయాల్లో స్థానిక సమాజం చేత "వారి మీద ఏం మోపబడినదో" ఆ వరుసలోనే వారు తొట్రిల్లతారు.

ప్రతి ఒక్క క్రైస్తవుని బైబిల్ అధ్యయనం తప్పకుండా సాహిత్యాన్ని చదివే సూత్రాల చేత క్రమబద్ధీకరించబడాలి. దేవుని వాక్యాన్ని గురించి యేసు మరియు అపొస్తలులు మౌఖిఖ పాఠాలను తెలియజేసారు. కొంత సమయం తర్వాత, ఆత్మ చేత నింపబడిన క్రైస్తవులు తమ ద్వారా యేసుక్రీస్తు మాట్లాడుతున్న వాటిని బోధించి వ్రాసారు (యోహాను 16:12-15; 2 కొరింథీ. 13:3). బైబిల్ లోని వివిధ సాహిత్య సాధనాల ద్వారా యేసు ఇప్పుడు క్రైస్తవులతో మాట్లాడుతున్నాడు (2 తిమోతి 3:14-17). మరలా పౌలు చెప్పాడు, "మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని యీలాగు చెప్పుట లేదు గాని మీ ఆనందమునకు సహకారులమైయున్నాము; విశ్వాసము చేతనే మీరు నిలకడగా ఉన్నారు" (2 కొరింథీ. 1:24). మనిషి ఇంకొక మనిషికి బోధిస్తాడు కాని దేవుని వాక్యం వినుట వలన విశ్వాసం కలగడమనేది దేవుని చిత్తం (రోమా 10:17). మనం మన బోధకుని విశ్వాసాన్ని అద్దెకు తెచ్చుకోలేము, "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదుకువారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా" (హెబ్రీ. 11:6).

దేవుడు అభిషేకించి, ఆయన మన యజమానని మనమీద "ముద్రవేసిన" ప్రజలే క్రైస్తవులు (2 కొరింథీ. 1:22). మనం "చెడ్డదాని నసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని" యుంటాము (రోమా 12:9). మనం "కీడువలన జయింపబడక, మేలు చేత కీడును" జయిస్తాము (రోమా 12:21). కాబట్టి, మనం "మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై" యుండాల్సిన అవసరం ఉంది (రోమా 16:19). హవ్వ సాతాను చేత మోసగించబడి మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాన్ని తినేలా ఆదామును ఒప్పించినందున మానవాళి మంచి చెడ్డల తెలివిని పొందారు (ఆది. 3:17, 22; 1 కొరింథీ. 15:48, 49; 2 కొరింథీ. 11:3). మనం మంచి చెడులను ఎరిగిన వారంగా మారాము; అయినా, తేడాను తెలుసుకొనుటకు మనం తప్పకుండా యేసుక్రీస్తుకు విద్యార్థులమై (శిష్యులు) వుండాలి. "వయస్సు వచ్చిన వారు అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును" (హెబ్రీ. 5:14). ఎందుకని ప్రజలు తమ మతంలో ఇతర ప్రజల్ని వెంబండించటానికి తమ్మును తాము అప్పగించుకుంటారు? ఈ రకమైన ప్రవర్తనకు క్రింద వున్నవి బహుశా కొన్ని కారణాలు కావచ్చు:

**2 కొరింథీ. 10:6.** బలమైన నాయకుల్ని వెంబడించటానికి ఎన్నుకోవడం కోసం ఒక ఆరోగ్యకరమైన ఆత్మీయ కారణాన్ని మనం ఈ లేఖనంలో కనుగొంటాము. వారు "దేవుని నీతికి దాసులైయున్న" క్రైస్తవులు (రోమా 6:16). సంఘమంతటి విధేయత కంటే ఎక్కువ స్థాయి పై శరీరంలో (సంఘం) క్రమశిక్షణను సంఘ నాయకులు నిర్వహించలేరు (1 కొరింథీ. 5:4-6). భక్తిహీనులైన సభ్యులు ఆత్మీయంగా ఎదగనంత వరకూ వారినుండి సంఘం విడుదల పొందలేని పరిస్థితిని యూదా ప్రస్తావించాడు (యూదా 20, 21).

**2 కొరింథీ. 10:7.** "సంగతులను పైపైననే మీరు చూచుచున్నారు." దేవుని రాజ్యం పైపైననే చూసే విషయం కాదు. అది ఏదో మాటలతో ఉన్నది కాదు (1 కొరింథీ. 4:20). క్రైస్తవ్యం అనేది గొప్ప బోధలు, లేఖనాల్ని చెప్పటం మరియు పాటలో స్వరాలను చక్కగా సమకూర్చటం కాదు (1 కొరింథీ. 12:24-26; 2 కొరింథీ. 1:3-7; రోమా 8:29). క్రైస్తవులు క్రీస్తు సారూప్యంలోకి మారు న్యాయసమ్మతమైన శ్రమలోనే ఉందది (హెబ్రీ. 10:32-39).

**2 కొరింథీ. 11:3, 4.** కొంత మంది ప్రజలు తమ కొరకు బైబిల్ చదవటానికి ఇతర ప్రజల మీద ఆధారపడతారు. దేవుని వాక్యాన్ని అశ్రద్ధ చేయడం అనేది "మరొక యేసు"ను బోధించడానికి అబద్ధ ఉపదేశకులను మరియు బోధకులను అనుమతిస్తుంది. బైబిల్లో వున్న వివిధ రకాల సాహిత్యాన్ని చదవడం కోసం సరైన సూత్రాల్ని అన్వయించని ప్రజలే మత వ్యాపార ప్రజల కొర్కైన అభ్యర్థులైయున్నారు. కేవలం బైబిల్ వాస్తవలతో సౌఖ్యంగా ఉండే మతపరమైన ప్రజలు చాలా మంది వున్నారు. దేవుని బిడ్డగా నిత్య జీవం కోసం జీవ సూత్రాలను వెదకడానికి మానవాళిని సృష్టించడంలోగల దేవుని ఉద్దేశాన్ని గూర్చి వారు అంతగా తెలుసుకున్నవారు కాదు. వారి ముఖ్య సమస్య మనస్సు యొక్క సోమరితనమే కావచ్చు. "మీరు మందులు కాక..." (హెబ్రీ. 6:11) అని హెబ్రీ గ్రంథకర్త చెప్పినప్పుడు ఈ రకమైన సమస్య పై పని చేస్తున్నట్లు కనపడుతుంది. "నీతి"

మరియు "మేలు కీడులను వివేచించటానికి" శక్తి మంతులయ్యేటటువంటి అంశాలను గూర్చి హెబ్రీ సంఘం తమ మనస్సులను అభివృద్ధిపరచుకోవడానికి ఇష్టపడటం లేదు. హెబ్రీ. 5:11 -6:12లో ఈ సమస్య ఎక్కడకి దారి తీసిందో గమనించండి. ఎవరో ఒకరు వారికి ప్రాథమిక సత్యాలను మరలా మరలా బోధించాల్సి వచ్చింది. మత కూడికల్లో ప్రతి ఆదివారం పోగుచేయబడే డబ్బు సంవత్సరం పొడవునా "ప్రాథమిక సత్యాలను" బోధించేవారి బ్యాంక్ ఎకౌంట్ లోనికి చేరుతుంది. సంవత్సరాల తరబడి అలా జరుగుతుంది. ఈ వ్యక్తి పాస్టర్‌గా, ముఖ్య అధ్యక్షునిగా లేదా "వేదిక ఉపదేశకునిగా" గుర్తించబడతాడు. ఈ పరిస్థితి "నశించిన దానిని వెదకి రక్షించడం" కోసం అతి కొద్దిమంది సవార్తికులు మిగిలి ఉండేలా చేసింది.

**2 కొరింథీ. 11:19, 20.** మతాలన్నిటిలో పదే పదే తిరిగి చెప్పబడిన సందర్భ సారాంశం ఈ రెండు వచనాల్లో మనం కలిగియున్నాం. అది బహుదేవతారాధనగల మత ప్రపంచంలో జరుగుతుంది, కాని క్రైస్తవ సంఘాలు అని పిలువబడే వాటిలోకూడ అది వ్యాపించింది. స్వంతంగా తమకు తాము "పరిశుద్ధమైన మానవుని"గా చెప్పుకునేందుకు మతపరమైన ప్రజలు ఒక అభిప్రాయము కలిగియున్నారు. నిత్యమూ దేవుని రాజ్యంలో జీవించాలని కోరుతున్న నిజమైన బైబిల్ విద్యార్థికి ఇది జరగాల్సిన అవసరం లేదు. మనం లౌకిక సాహిత్యాన్ని చదవడం కోసం చేసేలా బైబిల్ చదవడం కోసం అవే సూత్రాలను ఉపయోగించడం ద్వారా మనం స్వతంత్ర బైబిల్ విద్యార్థుల ముగా మారగలము. ఒక సభ్యునిగా కాకుండా అంతకంటే ఎక్కువగా తన నిమిత్తం ఒక పాత్రను చెప్పుకునే వారు మతపరమైన వ్యాపారంలో వున్నారని చెప్పవచ్చు. మానవాళి కొరకైన దేవుని సంఘంలో కేవలం రెండే రెండు కార్యాలయాలు వున్నాయి, అవి: పెద్దలు మరియు పరిచారకులు (తీతు 1:5-9; 1 తిమోతి 3:1-16). ఉపదేశకుని అధికారాన్ని బట్టి ఈ కార్యాలయాలలో తిమోతి మరియు తీతు మనుష్యులను నియమించారని చాలా మంది తలుస్తారు. వాస్తవానికి, వారిద్దరూ అపొస్తలుడైన పౌలు నడిపింపు క్రింద పని చేస్తున్నారు. అపొస్తలుని కార్యాలయం ఇక ఏ మాత్రం లేదు; కాబట్టి, పెద్దలు మరియు పరిచారకుల నియామకం అనేది వాళ్లు నడిపించి సేవ చేసే సభ్యుల బాధ్యతయైయున్నది. నేను వ్రాసిన "దేవుని రాజ్యము" అను పుస్తకంలో, 5వ భాగం, పదమూడవ పాఠాన్ని చూడండి. ఈ పాఠం వెబ్‌సైట్‌లో ఉంచబడింది: http// www.kingdomofchrist.info

**2 కొరింథీ. 12:14-18.** తల్లిదండ్రుల విధానంలో వున్న నాయకత్వంతో తమకు సేవ చేయాలని కోరే ప్రజల మధ్య నుండి క్రైస్తవులు తమ నాయకులను తప్పక ఎన్నుకోవాలి. తల్లిదండ్రులు తమ పిల్లలకు సేవ చేయరు ఎందుకంటే ఏదో ఒక రోజున వారు దానిని తిరిగి చెల్లించాలని ఆశిస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రేమిస్తారు, అయితే కొన్ని సార్లు వారు పిల్లలుచేత ప్రేమింపబడరు. దొంగ నాయకులు తమ స్వార్థపూరిత అవసరతలు తీర్చబడినప్పుడు మందను వదిలేస్తారు (2 కొరింథీ. 10:12).

మనకు సంఘంలో మరియు మన జీవితాల్లోని ఇతర కోణాలలో నాయకులు అవసరం; అయినా సరే, మతం అనేది చాలా మంది ప్రజలకు "పెద్ద వ్యాపారం" అని మనం జాగ్రత్తపడాలి. తమ జీవనోపాధికోసం తమ చేతులతో పని చేయకూడదని యౌవన వయస్సులోనే నిర్ణయించుకునే ప్రజలు చాలా మంది వున్నారు (1 కొరింథీ. 9:6). ఒక యూనివర్శిటీ నుండి, కళాశాల నుండి ఒక సర్టిఫికెట్ పొందితే కొన్ని మత గుంపులు ఆరాధన కార్యక్రమాలను నిర్వహించటానికి సహాయపడతాయని వారు తెలుసుకుంటారు. చాలా మంది ప్రజలు మతంతో వారికి వున్న సంబంధాన్ని బట్టి మహిమ కొరకైన తమ అవసరత కోసం పెద్ద మొత్తంలో డబ్బును పోగు చేసుకుని సంతృప్తిని పొందుతారు. వారు మతాన్ని తమకు వ్యాపారంగా మార్చుకుంటారు (2 కొరింథీ. 2:17). 4వ భాగం, మూడో పాఠాన్ని చూడండి. దేవుని వాక్యం యొక్క ఉపదేశకునిగా లేదా బోధకునిగా తనకు తాను ఏర్పరచుకునే వ్యక్తిని గూర్చి యేసు మనల్ని హెచ్చరించాడు. సంఘంలో మనం వారిని ఒక నాయకత్వంలో స్వీకరించక ముందు వారికి ఫల పరీక్ష పెట్టాలి (మత్తయి 7:15-20). ఈ ప్రశ్న అడగండి: వారు మాట్లాడేది చేస్తారా (1 యోహాను 2:6)? తమ చేతులతో పని చేయడం మాని వేయడంతో బ్రతకడం కోసం ప్రయత్నించడం వారి వృత్తా? మోషే వివరించిన "యెద్దు" వలె అర్హత పొందిన క్రైస్తవులకు ప్రభువు సంఘం ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తుంది (1 కొరింథీ. 9:9; 1 తిమోతి 5:18). ఈ నిర్ణయం తీసుకోవడం సంఘ బాధ్యత.

ఒక క్రైస్తవుడు తనను తాను ఒక ఉపదేశకునిగా లేదా బోధకునిగా తెలియ పర్చుకుని ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తే, వాక్యం ప్రకటించే భావాన్నే అతడు చేసి లోకంలో నశించిన వారికి సువార్తను ప్రకటిస్తున్నాడని ఖచ్చితంగా చూడాల్సిన బాధ్యత సంఘానిదే. ఉపదేశకుడు అంటే నాయకుడు కాదు. సంఘంలో రక్షించబడిన వారికి ప్రకటించటం అతని బాధ్యత కాదు. మరొక ప్రక్కన చెప్పాలంటే, ఒక బోధకుడు (teacher) క్రీస్తు శరీరంలోని సభ్యులు బోధకులుగా, ఉపదేశకులుగా మారాలని బోధించటానికి ఒక గొప్ప కర్తవ్యాన్ని కలిగియుంటాడు.

**2 కొరింథీ. 12:19-21.** ఎందుకని ప్రజలు సంఘంలో సభ్యత్వాన్ని చెప్పుకుని ఇష్టపూర్వకంగా పాపం చేస్తారు? హాస్యాస్పదంగా, లేదా బహుశా వ్యంగ్యంగా కనపడవచ్చు, అది సాధకం చేయబడుతుంది. యేసు తన రక్తాన్ని ఇష్టపూర్వక పాపుల కోసం చిందించలేదని సంఘనాయకులు వారికి ఎందుకు చెప్పరు (హెబ్రీ.10:26-29)? తన తండ్రి భార్యను ఉంచుకున్న మనిషిని గూర్చి కొరింథీ సంఘ నాయకులు ఎందుకు అతిశయిస్తున్నారు? సాధారణంగా మతం అనేది

హాస్యాస్పదంగా కట్టబడింది; అయినాసరే, గొప్ప విలువగల ముత్యాన్ని వెదికే వారి కోసం సత్య ఉంటుంది (మత్తయి 13:44-46). ఎడతెగని బైబిల్ అభ్యాసం మరియు సాధకం ద్వారా ఇది యేసు శిష్యులకు బయల్పరచబడింది (2 కొరింథీ. 13:8).

> *తుదకు సహోదరులారా, సంతోషించుడి, సంపూర్ణులైయుండుడి, ఆదరణ కలిగి యుండుడి, ఏక మనస్సు గలవారైయుండుడి, సమాధానముగా ఉండుడి; ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును. పవిత్రమైన ముద్దు పెట్టుకొని యొకరికి ఒకరు వందనములు చేసికొనుడి. పరిశుద్ధులందరు మీకు వందనములు చెప్పుచున్నారు. ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక. 2 కొరింథీ. 13:11-14.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో పౌలు స్వరంలోని మార్పును వివరించండి.
2. క్రైస్తవులైన మనం విశ్వాసాన్ని బట్టి నడుస్తున్నాం అని తెలుసుకునేలా మానవాళి కలిగి యున్న వరం పేర్కొనండి.
3. ఒక అబద్ధ ప్రవక్త, సంఘాన్ని ఎలా ప్రారంభించగలడో మనం అర్థం చేసుకోవడానికి "ఊహలు మరియు వితర్కములు" అనే పదాలు ఎలా సహాయం చేస్తాయో వివరించండి.
4. "దుర్గములు పడద్రోయజాలినంత దైవిక బలము" సంఘానికి వుందని గుర్తించడానికి పౌలు వాడిన వివిధ పద జాలాలలో విశ్వాసం ఎలా వుందో వివరించండి.
5. క్రీస్తు శరీరం యొక్క బోధ మరియు నిర్వాహణను ఇతర వ్యవస్థలు తల పెట్టడం ఎందుకని అసాధ్యం?
6. లౌకిక సాహిత్యాన్ని మనం చదివేటప్పుడు మన బైబిల్ అభ్యాసం కోసం ప్రాథమిక సూత్రాలను వాడటం ప్రతి ఒక్క క్రైస్తవునికి ఎందుకని చాలా ప్రాముఖ్యం?
7. మేలు కీడులను గూర్చి మనకు సమాచారమివ్వడంలో దేవుని వాక్యం ఒక వ్యక్తి జీవితంలో ఎప్పుడు అవసరం అవుతుంది?
8. 2 కొరింథీ 11:19-21 ప్రకారం లోక రాజ్యంలో "మతం ఒక పెద్ద వ్యాపారం" అని క్రైస్తవులు తెలుసుకున్నప్పుడు వారు ఎదుర్కొనే కొన్ని ఇబ్బందులు ఏమిటి?
9. 2 కొరింథీ. 12:14-18 ప్రకారం ఒక క్రైస్తవుడు తప్పక వెదకాల్సిన నాయకత్వపు రకం ఏమిటి?
10. కొరింథీయులకు పౌలు వ్రాసిన పత్రికల యొక్క మీ అధ్యయనం ద్వారా మీరెలా ప్రయోజనం పొందారు?